కథానాయిక పాడుతూ ఫేడిన్ అయి, క్లోజప్ లో పాడుతూ మనకేసి చూచి నవ్వుతూ గదంతా డాన్స్ చేస్తున్నది. ''ఎంత హాయి! ఎంత హాయి!'' అనే పల్లవిని బట్టి ఆమెకు హాయిగా ఉన్నట్టూ, అందుకే డాన్సు చేస్తున్నట్టూ మనకు తెలుస్తున్నది.

ఇంతలో కాఫీ పట్టుకుని కూతురి పాటకు లయగా అడుగులు వేస్తూ వచ్చి, పాటా బాజాభజంత్రీలూ ఆగి పెదవులకు కాఫీతడి తేగు — ''నువ్వెప్పుడూ యిట్టానే అంటావు!'' అని దెప్పింది, మొహం చిట్లించి మూతితో మాత్రమే నవ్వుతూ.

మన కథానాయికకు తండ్రి లేడుగాని ఆయన పటం గోడన వేళ్ళాడుతున్నది — ఇంత బూజుగాని, దుమ్ముగాని లేకుండా దానికి ఒక దండకూడా వేసి ఉన్నది.

సినిమా కథ

పోయినదాకా నిలబడి కూతురికి కాఫీ అందిస్తూ, ''ఎటువంటివాడు రావలిసున్నాడో!'' అన్నది తల్లి.

కథానాయిక ప్రణయకోపం మొహం పెట్టి, ''పోమ్మా!'' అన్నది.

''ఏమే? మంచి డాక్టరు మొగుడై, ఇద్దరూ ప్రాక్టీసు పెడితే ఎంత బాగుంటుంది?'' అన్నది తల్లి.

కూతురు నోటినుంచి కాఫీకప్పు దించి—లిప్ స్టిక్

తల్లి ఏడుపుగొంతు పెట్టి ఆ ఫొటోదగ్గిరికి వెళ్ళి, ''ఆయన ఉంటే మన కిన్ని ఇబ్బందులు రాకపోను గద!'' అన్నది.

కూతురు ''హాయిహాయి'' పాట మరిచిపోయిన దానల్లే నిట్టూర్చింది.

ఈ తల్లికూతుళ్ళు పడే కష్టాలు మనం తెలుసుకోవటం అవసరం. కూతురు ఫైనల్ యియర్ మెడిసన్

చదువుతున్నది. నూటికి నూరేసి మార్కులు తెచ్చుకుంటున్నది. తల్లి అంట్లు తోమి కూతుర్ని చదివిస్తున్నట్టు నిదర్శనా లేమీ లేవు. అయినా వాళ్లకు డబ్బు లేదు, రాబడి లేదు. అందుకని తల్లి జార్జెట్ చీరెలు కట్టుతున్నది, కూతురు సాదా నైలాన్ దుస్తులుమాత్రమే ధరిస్తున్నది. డబ్బుంటే ఇంకా ఎంత పెద్దఇంట్లో ఉండి, ఎంత బాగా బతికేవాళ్ళు, పాపం!

వున్నదని క్లాసులో అందరికీ తెలుసు. మగ స్టూడెంట్లు దుష్యంతుడి వేడుక చెలికాళ్ళలాగా ప్రవర్తిస్తారు. వాళ్ల క్లాసులో ఇంకా ఆడపిల్ల లున్నా వాళ్ళనుగురించి మగ స్టూడెంట్లు పట్టించుకోరు.

హీరో ఎప్పుడూ ప్రపంచాన్ని ఉద్ధరించే పనులే చేస్తూంటాడుగనుకనూ, హీరోయిన్ “ఏంతహాయి!” పాడి చాలాసేపయిందిగనకనూ, అతను హీరోయిన్

కొడవటిగంటి కుటుంబరావు

అయితే కథానాయిక గనక, మెడికల్ కాలేజీలో సహాధ్యాయిను లందరూ చెలికత్తెల్లాగా ఉండి, కణ్వాశ్రమం శకుంతలకు అనసూయాప్రియంవద ఎలా ఉండేవాళ్లో అలా ఉండి, ఆమె ఆకలే తమ ఆకలిగా, ఆమె ప్రణయమే తమప్ర... కాదు, పరమాదర్శంగా ప్రవర్తిస్తున్నారు.

ఇప్పుడు మనం హీరోను కలుసుకోవాలి. ఇతను కూడా మెడికల్ కాలేజి స్టూడెంటే. నాయికానాయకు లిద్దరూ ఒకటే క్లాసు. వాళ్లిద్దరికీ మధ్య ప్రేమబంధం

దగ్గిర కొచ్చి, “బిచ్చగాళ్ళకోసం ఒక నాటకం వేద్దామనుకుంటున్నాం, అందులో మీరు భరతమాత వేషం వేసి డాన్సు చెయ్యాలి” అంటాడు.

“మీ రడిగితే ఏదైనా చేస్తాను,” అంటుంది కథానాయిక, ఆమె అతన్ని ప్రేమిస్తున్నట్టు స్పష్టం కాగలందులకు.

హీరో ఆ మాటలు అర్థంచేసుకోకనో, చేసుకునో, “మీ రలా అంటారని నాకు ముందే తెలుసు,” అని

(35-వ పేజీ జూడుడు)

సినిమా కథ

(9-వ పేజీ తరువాయి)

మొహం చిట్లిస్తాడు, తీవ్రమైన ఆలోచనలు ఉన్నట్టు.

అక్కడినుంచి పాట అందుకుని హీరోయిన్ వీధివెంట పాడుకుంటూ, మధ్యమధ్య భాగవతారు గారల్లే అడుగేస్తూ, వీధులవెంటా, ఒక చేనుపక్కగా, ఒక మోట బావిచుట్టూ తిరిగి, ఒక కొండ ఎక్కి దిగి, పాటా భజంత్రీలూ ఆగే సమయానికి ఇంటికి వచ్చేసింది.

ఆమె లోపలికి అడుగుపెడుతుండగానే ఆర్కెస్ట్రా కెవ్వున అరిచింది. ఎందుకంటే హీరోయిన్ ఇంటలేనప్పుడు ఆమె మేనమామ వచ్చిఉన్నాడు. అతన్ని చూడగానే హీరోయిన్ మొహం ముడుచుకుపోయింది. ఎందుకంటే ఈ మేనమామ విలన్. అందుకనే హీరోయిన్‌ను చూచి నవ్వి, “డాక్టరు వచ్చిందే! ఇతరరోగాలు నయంచెయ్యటం కాదు, నా హృదయంలో జబ్బు నయంచేస్తేనే నువు నిజమైన డాక్టర్ అని ఒప్పుకుంటాను.”

హీరోయిన్ ప్రణయకోపం మొహం పెట్టి అతనికి ఎడంగా తప్పుకుని లోపలికి పోతుంది. విలన్ ఎందుకో గట్టిగా నవ్వుతాడు.

హీరోయిన్ “అమ్మా, అమ్మా” అంటూ తల్లి దగ్గిరికి వచ్చేముందే వ్యాసపీటమీద భాగవతంలాంటి పుస్తకం పట్టుకుని కొద్దిపాటి ఆర్కెస్ట్రా సహాయంతో “నల్లనివాడు పద్మనయనంబులవాడు” అనే పద్యం పన్నెండేళ్ల పిల్లగొంతుతో మాల్గోస్ రాగంలో సంగతులు వేసి పాడుతున్నది. పద్యమూ భజంత్రీలూ అయిపోగానే హీరోయిన్ లోపలికి వచ్చి, “అమ్మా, అమ్మా,” అన్నది.

తల్లి అంతలోనే గొంతుమార్చి, “మామయ్యొచ్చాడు, తల్లీ” అన్నది.

“ఆ దుర్మార్గుణ్నెందుకు రానిచ్చావు మనింటికి?” అన్నది హీరోయిన్. పళ్లు కొంచెంగా కొరికి మొహం చిట్లించి ముక్కులెగరేస్తూ.

తన కూతురికి విలనంటే కోపమని అర్థమై తల్లి ఆశ్చర్యంతో, “అదేమిటే?” అన్నది.

“నీకు తెలీదు లే, అమ్మా,” అన్నది కథానాయిక, విలన్ చేత అనేకసార్లు బలాత్కరించినదానిలాగా.

“నిన్ను తనకిచ్చి పెళ్ళి చెయ్యమంటున్నాడు. బాగానే ఉంటుందికూడాను. అయిన సంబంధం. బోలెడంత సంపాదిస్తున్నాడు. ఫాక్టరీకి మేనేజరయాట్ట. మూడొందలు జీతమిస్తారు. బీచిలో పెద్ద బంగళా. ముప్ఫైవేలు చేసే కారు కొన్నాట్ట. నూరు రూపాయలకు తక్కువ ఖరీదుగల పాంటు వెయ్యడు. క్లబ్బుకెళ్ళి రోజుకు నూరురూపాయల బుడ్డీసారా తాగుతాట్ట. నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాడమ్మా. నాకీమధ్య ఒంటో బాగోటం లేదుకూడానూ” అంటూ తల్లి దగ్గటం మొదలుపెట్టింది.

అంతదాకా కళ్ళు మూసుకుని హీరోను జ్ఞాపకం తెచ్చుకుంటున్న హీరోయిన్ కళ్ళు చాలా పెద్దవి చేసి, ఆదుర్దాగా, “ఏమిటమ్మా? ఏమిటమ్మా?” అంటూ తల్లిమీద అమ్మశక్తిలాగా పడింది.

ఆ బొమ్మలోంచే ఇంకో బొమ్మ వచ్చేటప్పటికి తల్లి మంచంమీద పడుకుని దగ్గుతున్నది. ముందు డాక్టరూ, అతని బాగ్ పట్టుకొని హీరో వచ్చారు. తల్లికి తల పిసుగుతున్న హీరోయిన్ లేచి, “రండి, డాక్టర్” (రండి డాక్టరుగారూ, అనటం పల్లెటూరు గమార్ల లక్షణం!) అంటూ హీరోచేతిలో ఉన్న బాగ్ తీసుకొని, రెడీగాఉన్న స్టూలుమీద పెట్టింది.

హీరో ఆమెకేసి రేసుల్లో డబ్బు పోగొట్టుకున్నట్టు చూశాడు. “విన్నాను, విన్నాను” అన్నట్టుగా తల పైకీ కిందకీ ఆడించింది.

డాక్టరు స్టెతోస్కోపు తీసి రోగిగుండెలమీద పెట్టి, పెద్ద నిట్టూర్పు విడిచి, మూలిగి, “క్షయ! సీరియస్! బోత్ లంగ్స్ యఫెక్టెడ్!” అన్నాడు.

త్వరలో తానుకూడా డాక్టరు కాబోతున్నది గనుక, “నయమవుతుందా, డాక్టర్?” అని కొట్టవచ్చినట్టుగా అడిగింది.

డాక్టరు చప్పరించి, “ఈ రీలు దాటదు,” అనేశాడు.

హీరో, ఊరికే ఉండట మెందుకని, “శానిటేరియంకు పంపిస్తేను, డాక్టర్?” అన్నాడు.

డాక్టరు దీర్ఘంగా ఆలోచించి, “అలా చెయ్యవచ్చు” అన్నాడు. అతను బరువుగా వెళ్ళిపోతుంటే భజంత్రీలు విషాదంగా వాయించారు.

పరీక్షలకు ముందు మెడికల్ విద్యార్థులందరూ ఒకచోటికీ, విద్యార్థినులందరూ ఇంకోచోటికి పిక్నిక్ వెళ్ళారు. ఆడవాళ్ళ పిక్నిక్ బాగుంది. ఎవరూ ఏమీ అనకుండానే వాళ్లు విరగబడి నవ్వుతున్నారు. దాన్నిబట్టి వాళ్ళు చాలా సంతోషంలో ఉన్నారని మనకు తెలుస్తుంది.

అదృష్టవశాత్తూ ఒక మర్రిచెట్టుకు పెద్దఉయ్యాల వేసిఉంది. ఆ ఉయ్యాలమీద ఎక్కి కథానాయిక "ఓలలలా! ఓహోలలలా!" పాట పాడుతున్నది. ఆమె సఖురాండ్రు సోల్పుగా నిలబడి కవాతు చేస్తున్నారు. డ్రిల్ సార్జంటు ఉండి చెప్పినట్టుగా వాళ్ళు సైతోస్కార్ఫులను ఒకేసారి మెడకు వేసుకుని, ఒకేసారి పైకెత్తి, ఒకేసారి గుండ్రంగా తిప్పి, ఒకేసారి చెవులకు పెట్టుకుని, ఒకేసారి తమ గుండెలు పరీక్షచేసుకుని చాలా గమ్మత్తు చేస్తున్నారు.

వేయేల? పరీక్షలకు ముందు లేడీ మెడికోలు పిక్నిక్ వెళ్ళి ఏమేం చేస్తే ఆదర్శప్రాయంగా ఉన్నట్టు పావలాక్లాసువాళ్ళకు తోస్తుందో అవన్నీ చేస్తున్నారు.

ఇంకో లొకేషన్‌లో మెడికల్ విద్యార్థులు. అందరూ సైకిళ్ళెక్కి ఫార్మేషన్ రైడింగ్ చేస్తున్నారు. అన్నీ ఒకేసారి కొన్న సైకిళ్ళు సరికొత్తవి. హరిదాసు వెంట భక్తులు పాడినట్టుగా హీరో అన్న పల్లవి అంటూ అందరూ కోరస్ పాడుతూ వస్తున్నారు. అదృష్టవశాత్తూ రోడ్డు నిర్మానుష్యంగా ఉంది.

అక్కడ అమ్మాయిలు దాగుడుమూత లాడుతున్నారు. హీరోయిన్ కళ్ళకు గంతలు కట్టుకుని తన స్నేహితురాళ్ళను దొంగ చెయ్యడానికి చూస్తూఉంటుంది. అంతలో హీరో అక్కడికి ఒంటరిగా వస్తాడు. చెలికత్తెలంతా పారిపోయి చెట్లచాటున దాక్కుంటారు. హీరోయిన్ గాలిలో ఈదుతూవచ్చి హీరోను తాకి, "ఆఁ, దొరికావులే!" అంటుంది. (కవిగారూ ఆమాట పసందుగా వేశారు!)

హీరోయిన్ గంతలు తీసిపారేసి, కళ్ళూ, నోరూ పెద్దవిచేసి, "మీరా?" అంటుంది. అనుమానం ఉంచటం మంచిదికాదని, హీరో బరువుగా నిట్టూర్చి "అవును... నేనే!" అన్నాడు.

చెట్ల చాటునుంచి వెకిలిగా నవ్వులు వినిపిస్తాయి. హీరోయిన్ ప్రణయకోపం మొహంపెట్టి, "ఊరుకోండి! వాళ్ళంతా మనని ఏడిపిస్తారు!" అంటుంది.

"నేనేమీ చెయ్యలేదే!" అన్నట్టుగా హీరో తన చేతులను అటూ ఇటూ తిప్పి చూసుకుంటాడు.

"రేపేకదూ మన ప్రదర్శనం?" అంటుంది హీరోయిన్ హీరోపక్కనే నడుస్తూ.

"అవును" హీరో నిట్టూరుస్తాడు.

కర్టెన్ పైకి లేస్తుంది. హీరోయిన్ భరతమాతగా ప్రేక్షకులకు కనిపిస్తుంది. "లేవండీ! నడుములు-కట్టండీ! దీక్షలు-పట్టండీ! లంచాలు——" అంటూ పాడుతూ హీరో ప్రవేశిస్తాడు. అనేకమంది ఆడవాళ్లు అజంతా డ్రెస్సులు వేసుకుని సాముగరిడీలు చేస్తారు. ఆ గరిడీలకు పాటకూ ఏమీ సంబంధం ఉండదు. కెమెరా ఒక ప్రక్కకు ఒరిగిపోతుంది. తరువాత రెండో పక్కకి ఒరుగుతుంది. ఆఖరుకు చేసేది లేక తల్లక్రిందులై పోతుంది. ప్రేక్షకుల్లో ఒకాయన జేబులో నుంచి చిన్న పొట్లం తీసి భావనఅల్లం ఇంత నోట వేసుకుని అమ్మాయిల అజంతా డ్రెస్సుల కేసి శ్రద్ధగా చూస్తాడు....

ప్రదర్శన మైనాక అందరూ హీరోను, హీరోయిన్‌నూ అభినందిస్తారు.—హీరోయిన్ భరతమాతగా బాగా నిలబడినందుకూ, హీరో "పట్టండీ, కొట్టండీ, కట్టండీ," అన్నమాటలకు సరిగా చేతులుఊపినందుకూనూ, సాముగరిడీలు చేసి, వెనక్కు మొగలు వేసి వక్షప్రదర్శనాలు చేసిన అమ్మాయిలకు గ్రూప్ ఫొటోలో వాళ్ళు ఒక్కరు అభినందించారు.

(ఈ ప్రదర్శనంలో మనం చూసే మొదటి గ్రూప్ ఫొటో ఈ ప్రదర్శనంలోనే.)

హీరో ఆపరేషన్‌థియేటర్‌లో ఉన్నాడు. పెద్ద సర్జను ఆపరేషన్ చేస్తున్నాడు. హీరో, హీరోయిన్ ఇద్దరూ ఆయన పక్కన ఉండి నేర్చుకుంటున్నారు. అందరికీ మొహాలకు అడ్డంగా జేబురుమాళ్ళున్నాయి, నెత్తిన గాంధీటోపీ లున్నాయి. సర్జన్ హీరోకేసి కుడిచెయ్యి చాస్తాడు. హీరో గబుక్కున ఒక పట్కారు సర్జన్ చేతిలో పెడతాడు. ఆతరువాత సర్జన్ ఎడమచెయ్యి చాస్తాడు. హీరోయిన్ ఒక స్పానర్ అందిస్తుంది. సర్జన్ ఊపిరి సలపకుండా రెండు చేతులతోనూ కటింగుప్లయర్సూ, రెంచీలూ, ఆకురాళ్ళూ, చిన్న సుత్తెలూ, పిన్సర్లూ, పెనసళ్ళు చెక్కే మరలూ మొదలైనవి అందుకుంటూ చిట్టచివరకు మొహానికి అడ్డంఉన్న చేతిరుమాలు తీసేసి దానితో నుదురు తుడుచుకుని చిన్న చిరునవ్వు నవ్వుతాడు.

హీరోకూడా చేతిరుమాలు లాగేసి ఆపరేషన్ టేబిల్‌మీద పడేసి చెయ్యిపిడికిలి బిగించి పైకెత్తి, "జై, డాక్టరుగారికీ జై!" అంటాడు. నర్సులూ, అసిస్టెంటు సర్జన్‌లూ ఒక్కసారి "జై!" అని పెడబొబ్బ పెడతారు. సర్జన్ ఎందుకో హీరోను భుజంమీద తట్టి వీపు తిప్పి వెళ్ళిపోతాడు.

హీరో అటూ ఇటూ చూస్తాడు. హీరోయిన్ లేదు. ఆమెను వెతుక్కుంటూ వార్డులవెంట బయలుదేరుతాడు. ఆమె ఒకచోట బల్లముందు కూచుని

(తరువాయి 38 వ పేజీ చూడుడు)

పుట్టినరోజు పండుగ లాభాలు మీకుదక్కే అవకాశం చిక్కాలంటే 1961 ఏప్రెల్ 30వ తేదీనాటికి మీ చందాల్లో ఏవిధమైన బకాయీ లేకుండా పూర్తిగా చెల్లించి ఉండాలి. కాబట్టి ఇప్పటినుంచీ శ్రద్ధవహించి ఎప్పటి చందాలను అప్పుడు చెల్లించి ఏవిధమైన బకాయీలూ లేకుండా చూసుకోండి.

మే మాసంలో మేము జరుపబోయే ఇంటింటా స్వంతగ్రంథాలయం ప్రణాళిక ప్రథమ జన్మదినోత్సవంలో మా గౌరవ అతిథిగా పాల్గొనే మహదవకాశం, మీకే దక్కుతుందేమో ఎవరు చెప్పగలరు ?

సినిమా కథ

(36 వ పేజీ తరువాయి)

ఏడుస్తున్నది. ఆమె పక్కనే ఒక టెలిగ్రాం హీరో దాన్ని ఎత్తి చూసీచూడకుండానే, "డెడ్ !" అని చదువుతాడు....

హీరోయిన్ తల్లి చావుకారణంగా లిప్‌స్టిక్, మొహాన బొట్టూ, తలకు చమురూ మానేసి, మాసికలు వేసిన చీర (నైలాన్ జార్జెట్ వాయిల్ నేత-చీర) కట్టుకొని దరిద్రశోక దేవతలాగా ఉంది.

"ఇంకా నాకు భవిష్యత్తు లేదు. నా చదువు మంటగలిసిపోయింది. నేను కన్న కలలు కరిగిపోయాయి. నా బ్రతుకు అనాథ బ్రతుకయిపోయింది" అంటూ ఏడుపు బాగా రావటానికి క్రింది పెదవి గట్టిగా కొరుక్కుంటుంది.

"మనం పెళ్లాడేసి సుఖంగా ఉండాలి !" అంటాడు హీరో.

"నీకేం మతిపోయిందా ఏమిటి? ఇంకా ఏడో రీలు పూర్తికాలేదు. విలన్ సీక్వెన్సులన్నీ ముందే ఉన్నాయి. పైగా మనం ప్రేమించుకున్నాం. మనకు పెళ్ళి ఎలా అవుతుంది?" అని హీరోయిన్ మందలిస్తుంది.

హీరో నిట్టూర్చి కనిబొమ్మలూ, తలా ఎగరేసి, "అవును ! మన పెళ్ళికి ఫార్ములా ఒప్పదు !" అంటాడు.

హీరోయిన్ పెళ్ళాడిందా, లేక అవివాహిత వితంతువుగా ఉండిపోయి తన పాతివ్రత్యాన్ని కాపాడుకుందా ? విలన్ ఏమయినట్టు ? హీరో ఏమవుతాడు ? అసలు ఇదేం కథ ? ఈ వివరాలన్నీ దయచేసి, మరోలా అనుకోకుండా, తెరపైన చూడండి. జైహింద్ !

ముదిగొండ నాగవీరయ్యశాస్త్రిగారి రచనలు

1. శివపురాణము.

(వ్యాసకృతమునకు ఆంధ్రీకరణము. సుమారు 600 పద్యములు గల కావ్యము.)

శివసంబంధమైన కథలతో మధురమైన కవితతో శివపారమ్యాన్ని బోధించి శివభక్తిని ఉద్దీపింపజేసే మహాపురాణం. వెల రూ॥ 12-00

2. హరదత్త విజయము.

(శైవాచార్యులలో సాటిలేని స్థానం సంపాదించిన హరదత్తాచార్యుల వారి దివ్యచరిత్ర. శివపారమ్య ప్రబోధము.) వెల రూ॥ 2-00

3. సుభద్రాకల్యాణము.

(నవరసభరితమగు భారత నాటకము) ఉస్మానియా విశ్వవిద్యాలయ B. O. L. (1962) కు పాఠ్య గ్రంథము. వెల రూ॥ 1-25

4. అభినవ రామాయణము వెల రూ॥ 1-00

5. భ్రమరీ శతకము ,, 0-50

ప్రాప్తిస్థానం :

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,

రాష్ట్రపతిరోడ్డు—సికిందరాబాదు.